మంచం పడుతున్న పల్లెలు

విజృంభిస్తున్న విషజ్వరాలు

- కనిపించని పారిశుధ్యం..
- నిధుల్లేవని చేతులెత్తేస్తున్న అధికారులు
- పీహెచ్‌సీల్లో డాక్టర్ల కొరత

ఎర్రుపాలెం: మండలంలోని అన్ని గ్రామాల్లో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఏ ఇంటికెళ్లినా విష జ్వరాలతో రోగులతో ప్రజలు అల్లాడుతున్నారు. పల్లెలన్నీ మంచం ఎక్కినట్లయింది. గ్రామాల్లో ఓ వైపు పారిశుధ్యం సరిగా లేక, మరో వైపు ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందడం లేదు. దీంతో పంచాయతీ, వైద్యశాఖ అధికారుల తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

కనిపించని పారిశుధ్య చర్యలు..

వర్షాకాలం కావడంతో రోడ్లపై గుంతల్లో నీరు నిలిచి పారిశుధ్యం అధ్వానంగా ఉంది. పారిశుధ్య చర్యలు ఏమాత్రం లేవు. పాలకవర్గాలు లేకపోవడంతో కార్యదర్శులు అరకొరగా సేవలందిస్తున్నారు. పారిశుధ్య చర్యలు తీసుకోవడంలో శ్రద్ధ చూపించడం లేదు. అదేమంటే నిధులు లేవు మేమేం చేస్తామంటూ చేతు లెత్తేస్తున్నారు. నివాసాల వెంబడి , ఖాళీ స్థలాల్లో



అపరిశుభ్రంగా ఉన్న పరిసర ప్రాంతాలు

బాగా వర్షపు నీరు నిలబడంతో దోమలకు ఆవాసాలుగా ఉన్నాయి. కొన్ని చోట్ల దట్టంగా పిచ్చి మొక్కలు మొలిచి అపరిశుభ్రత తాండవిస్తుంది.

భర్తీకి నోచుకోని వైద్యుల పోస్టులు..

మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐదుగురు డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఏడాదిగా ఒక్క డాక్టర్ పోస్టును భర్తీ చేయలేదు. మడుపల్లి బస్తీ దవాఖానా డాక్టర్ సాకేత్ రెడ్డి ఇన్‌చార్జ్‌గా వ్యవరిస్తున్నారు. ఏడు హెల్త్ అసిసెంట్లుగాను మీనవోలు, బనిగండ్లపాడు సెక్టార్లల్లో పోస్టులు భర్తీ చేయలేదు. అదే రీతిలో భీమవరం, మామునూరు, జమలాపురం సబ్‌సెంటర్లలో ముగ్గురు ఏఎన్‌ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సిబ్బంది కొరతపై కూడా ఉన్నతాధికారులు ఏమాత్రం దృష్టి పెట్టడం లేదు.

కొరవడిన వైద్య సేవలు..

గ్రామాల్లో వైద్య సేవల తీరుపై పర్యవేక్షణ కొరవడింది. ఇటీవల మండలకేంద్రంలో కంచర్ల రామారావు అనే వ్యక్తి డెంగీ జ్వరం సోకి మృత్యువాత పడ్డాడు. అయినా గ్రామాల్లో మొక్కుబడిగా మాత్రమే వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. గ్రామాల్లోని రోగులు ఆర్‌ఎంపీల వద్దకు వైద్యం నిమిత్తం క్యూ కడుతున్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలకు ల్యాబ్‌లకు వెళ్లి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు ఏమాత్రం నమ్మకం లేకుండా పోయింది. పంచాయతీ రాజ్, వైద్య శాఖల అధికారులు సంయుక్తంగా గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై అవగాహన సమావేశాలు నిర్వహించాల్సి ఉంది. ఆమేరకు ఆయా శాఖల అధికారులు తీసుకున్న చర్యలు కనిపించడం లేదు.

పారిశుధ్య చర్యలు ఏమాత్రం లేవు



వర్షాకాలంలో పంచాయతీ సిబ్బంది పారిశుధ్య చర్యలు తీసుకోవడం లేదు. చాలా సార్లు పంచాయతీ అధికారులకు ఈవిషయమై మొరపెట్టుకున్నా. ఏమాత్రం చర్యలు తీసుకోలేదు. ఆ ఫలితమే ఇటీవల మా అన్నయ్య రామారావు డెంగీతో మృత్యువాత పడ్డాడు. మండలకేంద్రంలో ఇంటింటా జ్వర పీడితులున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– కంచర్ల చంద్రమోహన్, ఎర్రుపాలెం

వైద్య సేవలు అందడం లేదు



గ్రామాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందడం లేదు. ఇటీవల బనిగండ్లపాడు ఆస్పత్రికి వెళ్తే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలని కోరితే ల్యాబ్ టెక్నీషియన్ లేరని చెప్పారు. పల్లెలన్నీ రోగాలమయంగా మారిపోయాయి. ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోతే ఎక్కడ నుండి తేవాలంటూ ఎదురు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాలతో పాలకులు, అధికారులు ఆడుకుంటున్నారు.

– సగ్గుర్తి కిశోర్, మాజీ ఎంపీటీసీ, పెగళ్లపాడు

వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నాం



గ్రామాల్లో విష జ్వరాలున్న మాట వాస్తవమే. ఊరూరా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. సిబ్బంది కొరత విషయం ఉన్నతాధికారుల వద్ద సమాచారం ఉంది. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్నాం.ఆశా కార్యకర్తలను ఇంటింటికి పంపించి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్నాం. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతపై ప్రజలు కూడా దృష్టిసారించాలి.

– సాకేత్‌రెడ్డి, డాక్టర్, పీహెచ్‌సీ, బనిగండ్లపాడు

కూలిన కల్వర్టు

- ఎవరూ లేకపోవడంతో తప్పిన ప్రమాదం
- నిలిచిన రాకపోకలు



కొత్తపాలెంలో కూలిన రోడ్డు కల్వర్టు

ఎర్రుపాలెం: మండలంలోని కొత్తపాలెం గ్రామంలో ఎన్ఎస్‌పీ కాల్వపై నిర్మించిన రోడ్డు కల్వర్టు మంగళవారం కుప్పకూలింది. కూలిన సమయంలో వాహనాలు ప్రయాణించకపోవడంతో ఎలాంటి నష్టం జరగలేదు. ఈ రోడ్డుపై నిత్యం వాహనాలు తిరుగుతునే ఉంటుంటాయి. కల్వర్టు కూలడంతో ఎర్రుపాలెం నుంచి వయా కొత్తపాలెం మీదుగా ఏపీ రాష్ట్రం గంగినేని, జి.కొండూరు గ్రామాలకు రాకపోకలునిలిచిపోయాయి. కూలిన కల్వర్టును ఇరిగేషన్ డీఈ సాంబశివరావు పరిశీలించి, ఆర్అండ్‌బీ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఇరుశాఖల సంయుక్త ఆలోచనతో కల్వర్టు స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాన్ని పరిశీలిస్తామన్నారు. త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మోడల్ స్కూల్‌ను సందర్శించిన ఏడీ



విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షిస్తున్న ఏడీ శ్రీనివాసాచారి

కారేపల్లి: కారేపల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్, కళాశాలను మోడల్ స్కూళ్ల అడిషనల్ డైరెక్టర్ ఎస్.శ్రీనివాసాచారి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన లైబ్రరీ, మధ్యాహ్న భోజనం అమలుపై ఆరా తీశారు. అలాగే, వెయిట్ లిఫ్టింగ్ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు జానకీరాములు, కోటేశ్వరీ, అర్చన, నాగమణి, పీడీ మూసమోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

30న క్యాన్సర్ నిర్ధారణ వైద్యశిబిరం



మాట్లాడుతున్న వెంకటయ్య

వైరా: ఈ నెల 30న హైద్రాబాద్, ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ కమ్మజన సేవా సమితి ఆధ్వర్యంలో వైరాలోని బోడేపూడి వైద్యశిబిరంలో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కమ్మజన సేవా సమితి అధ్యక్షుడు చింతనిప్పు వెంకటయ్య తెలిపారు. ఈ మేరకు మంగళవారం అసోసియేషన్ బాధ్యులు కరపత్రాలను ఆవిష్కరించారు. బసవతారక, ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి, రీఛార్జ్ ఇనిస్టిట్యూషన్ వైద్యులతో పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యాన మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమితి బాధ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, కాపా మురళీకృష్ణ, హనుమంతరావు, సూర్యదేవర శ్రీధర్, లగడపాటి ప్రభాకర్, చింతనిప్పు రాంబాబు, కొమ్మినేని అశోక్, పరుచూరి రాము పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా ఆటోలు నడపొద్దు

ముదిగొండ: లైసెన్స్ లేకుండా ఆటోలు నడపొద్దని సీఐ మురళి ఆటోడ్రైవర్‌లకు సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని వివిధ గ్రామాల ఆటోడ్రైవర్లకు మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆటోలో ప్రయాణించే మహిళలు, ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. అనుమానస్పదంగా ఎవరైనా వ్యక్తులు ఎక్కినట్టయితే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

తల్లాడ: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని నారాయణపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, స్కేళ్లు, పలకలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు బెల్లంకొండ ఆంజనేయులు, వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, కటికి వెంకటేశ్వర్‌రావు, శీలం వెంకట్‌రెడ్డి, నంబూరి కనకదుర్గ ప్రసాద్, యాచవరపు వెంకట్‌రెడ్డి, చాపల నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల అభివృద్ధే లక్ష్యంగా..

వైరా: ఆర్యవైశ్యుల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని సంఘం మండల అధ్యక్ష పదవీకి పోటీ చేస్తున్న అభ్యర్థి మిట్టపల్లి కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అవకాశం కల్పిస్తే నిస్వార్థంగా పని చేసి ఆర్యవైశ్యుల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. కొల్లా రాంబాబు, సముద్రాల మురళీకృష్ణ, చల్లా వెంకటనారాయణ, మాలే ఉదయ్‌తేజ, మిట్టపల్లి విజయ్‌కుమార్, తెల్లాకుల సందీప్, దారా కృష్ణ, బోనాల సాయి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ఎర్రుపాలెం: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ స్థానిక కార్యాలయంలో మంగళవారం పార్టీ మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు వెంకట కృష్ణారావు, తలపురెడ్డి నాగిరెడ్డి, కడియం శ్రీనివాసరావు, మల్లెల లక్ష్మణరావు, షేక్ జానీబాషా, దేవరకొండ రాజీవ్ గాంధీ, కంచర్ల వెంకటనర్సయ్య, బాబురావు, పిల్లి బోసు, యన్నం పిచ్చిరెడ్డి, దేవరకొండ వెంకటరత్నం, దేవరకొండ శ్రీనివాసరావు, వెంకటనారాయణ, ప్రఫుల్‌కుమార్, సగ్గుర్తి ముత్యాలరావు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల సంబురాలు



సంబురాలు చేసుకుంటున్న నాయకులు

చింతకాని: ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయటంతో చింతకాని మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం సంబురాలు చేసుకున్నారు. బాణాసంచాలు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి బొడ్డు వెంకట్రామయ్య, నాయకులు గురిజాల హనుమంతురావు, నన్నక కోటయ్య, వేముల నర్సయ్య, కాలంగి చలమయ్య, పట్టేటి గోపయ్య, పర్సగాని ఏడుకొండలు, పాపినేని రంగారావు, షేక్ షబ్బీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న రంగారావు

బోనకల్: ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలని టీఎస్ పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు కోరారు. పీఆర్టీయూ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెండింగ్ డీఏలు విడుదల చేసిపీఆర్‌సీని తక్షణమే అమలు చేయాలని, మేనిఫెస్టోలో పేర్కొన్న సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. జీపీఎస్, మెడికల్ తదితర ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలన్నారు. పాఠశాలలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోషియేట్ అధ్యక్షుడు బ్రహ్మారెడ్డి, సుజాత, ఉపాధ్యాయులు కొమ్ము శ్రీనివాసరావు, సీహెచ్.రవికుమార్, కాంతారావు, పి.స్వామి, కోటేశ్వరరావు, రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ వెంటనే అమలు చేయాలి



మాట్లాడుతున్న నంబూరి రామలింగేశ్వరరావు

కల్లూరు: అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను నిండా ముంచిందని, వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు చావా కిరణ్ అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో ప్రశ్నించే తెలంగాణ రైతు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పుల్లయ్యబంజర గ్రామంలో రైతు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుర్రి వెంకట్రామారావు, పసుపులేటి సుబ్బారావు, వంగల శ్రీనివాసరావు, కురువెళ్ల కృష్ణమాచారి, వాసుని కిషోర్, రంగు రవి, నున్న నరసయ్య, రంగు రవి, మామిడి చెట్టు విజయకుమార్, పండు లక్ష్మణరావు, తుమ్మలపూడి పుల్లారావు, రాచకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

వైరారూరల్: రైతులు యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయశాఖ అధికారి మయాన్ మంజుఖాన్ సూచించారు. మండలంలోని ఖానాపురం రైతు వేదికలో మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు సూచనలు చేసి పంటల సాగు విధివిధానాలపై మొబైల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరి, మిర్చి, పత్తి పంటల్లో సోకే తెగుళ్ల తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించి అవకాగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు సైదులు, వెంకటనర్సయ్య, కీర్తి, రైతులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఏఓ మయాన్ మంజుఖాన్

రోహిణి నక్షత్ర పూజలు



సత్తుపల్లిటౌన్: పూజల్లో పాల్గొన్న భక్తులు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని గీతాజ్ఞాన మందిరంలో గల శ్రీ పార్థసారధి స్వామివారి ఆలయంలో మంగళవారం స్వామివారి తిరు నక్షత్రమైన రోహిణి నక్షత్ర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా బృందావనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గుడివాడ వీరవెంకటేశ్వరరావు, ఏపూరి పురుషోత్తం, తిరునగరి వెంకటనర్సయ్య, రాఘవయ్య, భక్తులు పాల్గొన్నారు.

చింతకాని: శ్రీ కృష్ణుని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని నాగులవంచ, నాగులవంచ రైల్వేకాలనీ గ్రామాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కృష్ణుడి విగ్రహాన్ని ఊరేగించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు.



చింతకాని: నాగులవంచలో ఊరేగింపు



కృష్ణుడి వేషధారణలో చిన్నారి

సన్మానం



డాక్టర్ కోటయ్యను సన్మానిస్తున్న దృశ్యం

వైరా: 40 ఏళ్లుగా వైద్య సేవలు అందజేస్తున్న సీనియర్ వైద్యులు డాక్టర్ కోటయ్య మండల డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ కోటయ్యను ఘనంగా సన్మానించారు. లయన్ బాధ్యులు పెనుగొండ ఉపేందర్‌రావు, కొల్లా రాంబాబు, మరికంటి రాంగోపాల్, నూకల ప్రసాద్, చింతోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు..



శంకర్ దంపతులను సన్మానిస్తున్న గ్రామస్తులు

కారేపల్లి: సామాజిక, జానపద కళాకారుడు ఆదెర్ల శంకర్‌కు మథర్ థెరిస్సా అవార్డు రావటంతో కారేపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ శంకర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య మాట్లాడుతూ.. శంకర్ సామాజిక, జానపద గేయాలతో తన ఆటపాటలతో పలువురి మన్ననలు పొందారని, తెలంగాణ ఉద్యమంలో సైతం ప్రజలను చైతన్య పరిచారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, అజ్మీర వీరన్న, జూపల్లి రాము, సుధాకర్, నాగరాజు, రాధాగోవింద్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు ఇవ్వాలని కార్మికుల ధర్నా

కారేపల్లి: మండల పరిధిలోని ఉసిరికాయపల్లి రెవెన్యూలో సింగరేణి కాలరీస్ కంపెనీ నిర్మించిన 39 మెగావాట్స్ సోలార్ పవర్ ప్లాంట్ సెక్యూరిటీ గార్డులు, కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వటం లేదని ప్లాంట్ ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు. ప్లాంట్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్మికుల ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. తక్షణమే సోలార్‌ప్లాంట్ యాజమాన్యం వేతనాలు చెల్లించాలని, లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

పవిత్రోత్సవాలు ప్రారంభం



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

వైరారూరల్: మండలంలోని పులిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ కోటి నామ సంవత్సరం సందర్భంగా నిర్వహించనున్న పవిత్రోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

సభ్యత్వ నమోదు



కల్లూరులో..

కల్లూరు: తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అడ్‌హాక్ కమిటీ నాయకులు మంగళవారం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని టీఎన్జీఓ సభ్యత్వ నమోదు కోసం సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరూ తమ యొక్క సమస్యల పరిష్కారం కోసం టీఎన్‌జీఓలో సభ్యులుగా చేరి యూనియన్‌ను బలోపేతం చేసుకోవాలన్నారు. సభ్యత్వ నమోదు పుస్తకాలను గుండపనేని రామారావుకు అడ్‌హాక్ కమిటీ జిల్లా కన్వీనర్ కె శ్రీనివాస్, సభ్యులు జయపాల్, దుర్గాపసాద్, ఆయుష్ ప్రకాష్, రాధాకృష్ణ, ఎర్ర శ్రీకాంత్ అందజేశారు.



తల్లాడలో..

తల్లాడ: మండలకేంద్రంలో టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కో కన్వీనర్ కొణిదెన శ్రీనివాసరావు సభ్యత్వాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కె.శ్రీనివాస్, సభ్యులు, జైపాల్, దుర్గాప్రసాద్, అయుష్ ప్రకాస్, పెద్దినేని రాధాకృష్ణ, ఎర్ర శ్రీకాంత్, రంగారావు, ఏఈఓలు నరేస్, సాయికుమార్, శివకుమార్, త్రివేణి, మధు రమకుమారి, త్రివేణి, రాంబాయి పాల్గొన్నారు.

అందని సాగర్ జలాలు

కొణిజర్ల: మండలంలోని గుబ్బగుర్తి సమీపంలోని గద్దలగూడెం 1, 2, 3 మేజర్ కాల్వలకు సాగర్ జలాలు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వానలు పడి రైతులంతా మిర్చి సాగు చేసుకుందామని అనుకునే తరుణంలో కాల్వకు నీరు అందకపోవడంతో ఆవేదన చెందుతున్నారు. మండలంలోని అంజానాపురం, గద్దలగూడెంకు చెందిన పలువురు రైతులు పెసర, జీలుగలు వంటి పంటలు దున్ని మిర్చి సాగుకు పొలాలు సిద్ధం చేశారు. పలువురు మిర్చి పంటకూడా వేశారు. మూడు రోజులుగా ఎండలు తీవ్రంగా ఉండటంతో మొక్కలు ఎండిపోతున్నాయి. కాల్వ నీళ్ల వస్తే తడులు వేసుకుందామని చూస్తున్న రైతులకు అడియాసే అయ్యింది. దీంతో మంగళవారం పలువురు రైతులు మేజర్ వద్ద ఆందోళన చేశారు. మండలం మొత్తానికి ఒక్కడే వర్క్ ఇన్‌స్పెక్టర్ కావడంతో అన్ని కాల్వలు చూడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జలవనరుల శాఖ ఏఈ హబీబ్ మాట్లాడుతూ... ఎన్ఎస్‌పీ బోనకల్ బ్రాంచి కాల్వకు సుమారు 600 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం వల్ల ప్రధాన కాల్వకు నీటి ప్రవాహం తగ్గిందని దీని వల్ల గద్దలగూడెం మేజర్లకు నీరు ఎక్కడం లేదన్నారు. ఏన్కూరు మండలం తిమ్మరావుపేట వద్ద ఎస్కేప్ లాకులు బంద్ చేస్తే నీళ్ల తూములకు ఎక్కుతాయన్నారు. మంగళవారం రాత్రి వరకు నీరు వచ్చే ఏర్పాటు చేస్తామన్నారు.

నేటి నుంచి రుణమాఫీ సర్వే

వేంసూరు: రుణమాఫీ వర్తించని రైతు కుటంబాలను గుర్తించేందుకు బుధవారం నుంచి గ్రామాలలో కుటుంబ నిర్ధారణ సర్వే నిర్వహిస్తునట్టు ఏఓ రాంమోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని లింగపాలెం, ఎర్రగుంటపాటు పంచాయతీల్లో సర్వే నిర్వహిస్తునట్టు తెలిపారు. రుణమాఫీ కాని రేషన్‌కార్డులేని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైద్య శిబిరాలు..

తల్లాడ: మండలంలోని ఐదు గ్రామాల్లో మంగళవారం తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి ఆరోగ్యం, పరిశుభ్రతపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రత్న మనోహర్, డాక్టర్ శ్రీకాంత్, మహేశ్వర్‌రావు, నీష్మ, సూపర్ వైజర్లు పెద్ద పుల్లయ్య, కమల, భద్రమ్మ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



తల్లాడ: పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

చింతకాని: మండల పరిధిలోని కొదుమూరు, అనంతసాగర్ గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యసిబ్బంది వైద్య శిబిరాలను నిర్వహించి రోగులను పరీక్షించి మందుల్ని పంపిణీ చేశారు. గ్రామాల్లో డ్రైడే కార్యక్రమాలను నిర్వహించారు. డాక్టర్లు వెంకటేశ్వర్లు, భవ్య, సీహెచ్‌ఓ.వీరేందర్, హెల్త్ సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, రేచల్ రాణి, ఏఎన్ఎంలు పద్మ, సంధ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



చింతకాని: అనంతసాగర్‌లో..

పెనుబల్లి: స్థానిక ప్రభుత్వాస్పత్రిలో సప్తపది లయన్స్‌క్లబ్ సభ్యులు, విశ్రాంత ఉద్యోగుల సహకారంతో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. క్లబ్ సభ్యులు ఎస్‌కె.అబ్దుల్ సలాం, సుబ్బారావు, శ్రీధర్, జయరాం, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, నాగేశ్వరరావు, మోహన్‌రావు, బాబురావు, సాంబశివరావు పాల్గొన్నారు.

ముదిగొండ: మండలపరిధిలోని వెంకటాపురం పంచాయతీ కార్యాలయంలో ముదిగొండ హోమియో వైద్యశాల ఆధ్వర్యంలో వృద్ధులకు వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యాధికారిణి డాక్టర్ సంఘమిత్ర పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ అనంతరాములు, ఫార్మసిస్టులు, సిబ్బంది శ్రీనివాస్‌రావు, మాన్‌సింగ్, సునీల్‌లు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడులో బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఇన్‌చార్జ్ డాక్టర్ సాకేత్‌రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ సమీర వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సూపర్‌వైజర్ వెంకటేశ్వరరావు, సిబ్బంది, సుగుణ, నరేష్, ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.



పెనుబల్లిలో..



ఎర్రుపాలెం: వెంకటాపురంలో..